ఆఖరి శ్రావణ శుక్రవారం పూజలు



శివసాయిక్షేత్రంలో అన్నపూర్ణాదేవి

రాయదుర్గం: శ్రావణ మాసం ఆఖరి శుక్రవారం ప్రత్యేక పూజలను పలు ఆలయాల్లో నిర్వహించారు. గచ్చిబౌలిలోని శివ సాయిక్షేత్రంలో అన్నపూర్ణా దేవికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు చేసి అలంకారంతో భక్తులకు దర్శనం కల్పించారు. అంతేకాకుండా ఆలయంలో షిర్డీసాయిబాబా, గణపతి, కాశీవిశ్వేశ్వరస్వామి, ఆంజనేయస్వామి వారికి కూడా ప్రత్యేక పూజలను నిర్వహించారు. కాగా జీపీఆర్‌ఏ క్వార్టర్స్‌లోని ఆలయంలో రాజరాజేశ్వరి మాతకు. పెద్దమ్మ, మైసమ్మ అమ్మవార్లకు, మధురానగర్, ఖాజాగూడ, రాయదుర్గం, నానక్‌రాంగూడ, గౌలిదొడ్డి, గోపన్‌పల్లి, వినాయకనగర్, గచ్చిబౌలి, టెలికామ్‌నగర్‌లోని ఆలయాల్లో కూడా ప్రత్యేక పూజలను నిర్వహించారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న అధికారులు

రాయదుర్గం: మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయంలో క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. 'మనూ'డైరెక్టరేట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో క్రీడలు, ఫిట్‌నెస్ కార్యకలాపాలను నిర్వహించారు. ఔట్‌డోర్ గేమ్‌లతో పాటు ఇండోర్ గేమ్‌లను కూడా నిర్వహించారు. విద్యార్థులు, విద్యార్థినులకు, టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్‌కు ప్రత్యేకంగా 100 మీటర్ల పరుగుపందెం పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలు, రన్నరప్‌లకు 'మనూ'ఓఎస్‌డీ–2 ప్రొ. సిద్దిఖీ మహ్మద్ మహమూద్, గేమ్స్, స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ మహ్మద్ అబ్దుల్ అజీమ్, డీపీఈఎస్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఏ కలీముల్లా, పలువురు అసిస్టెంట్ డైరెక్టర్లు, కోచ్‌లు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు..

చందానగర్: వేమనకాలనీ సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ ఫీడర్ల పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

- సురక్ష ఎన్‌క్లేవ్ కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 01.30 గంటల నుంచి 02.00 గంటల వరకు రాజేంద్రనగర్ రెడ్డి, పద్మజ నగర్, విద్యనగర్, సురక్ష ఎన్‌క్లేవ్, శుభోదయ కాలనీ, అపర్ణ హిల్ పార్కు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

మాతృశ్రీనగర్ సబ్ స్టేషన్ పరిధిలో....

- ఆదిత్యనగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఆదిత్యనగర్ పార్ట్ ఏరియా, ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్ ఏరియాలలో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు.
- విశ్వంభర ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12.00 గంటల నుంచి సాయంత్రం 04.00 గంట వరకు విశ్వంభరాలనీ, శిల్ప ఎవెన్యూ, శ్రీలీలా విల్లాస్, కల్వరి చర్చి, వాటర్ వర్క్స్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

చందానగర్ సబ్ స్టేషన్ పరిధిలో....

- హఫీజ్‌పేట్, పాపిరెడ్డి సబ్‌స్టేషన్‌పరిధిలోని హఫీజ్‌పేట్ ఫీడర్ పరిధిలో ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఓల్డ్ హఫీజ్‌పేట్, సాయినగర్, యూత్ కాలనీ ఏరియాలలో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ రాజేందర్ పేర్కొన్నారు.
- మార్తాండనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు మార్తాండనగర్, ప్రేమ్ నగర్ మెయిన్‌రోడ్డు, హనీఫ్ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.
- ఇంద్రారెడ్డినగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 01.30 గంటల నుంచి 02.00 గంటల వరకు ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ, సప్తగిరి కాలనీ, బీహెచ్‌ఈఎల్ హెచ్ఐజీ, మైత్రీనగర్ ఫేజ్ 1,2,3 ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.
- మార్కెట్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 01.30 గంటల నుంచి 02.00 గంటల వరకు ప్రేమ్‌నగర్ వెనకాల వైపు, రోలింగ్ మిడోస్, సీఎం తోట వైపు, 100 ఫీట్ రోడ్డుకు ఇరువైపుల ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

నల్లగండ్ల ఏఈ పరిధిలో...

శేరిలింగంపల్లి: విద్యుత్ మరమ్మతుల కారణంగా లేక్ వ్యూ, డైమండ్ హిల్స్, నల్లగండ్ల హుడా ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరాను శనివారం నిలిపివేయనున్నట్లు నల్లగండ్ల ఏఈ వెంకటనారాయణ రెడ్డి తెలిపారు.

- 11 కేవీలేక్ వ్యూ ఫీడర్ పరిధిలో ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నల్లగండ్ల విలేజ్, నల్లగండ్ల మొయిన్ రోడ్, డి మార్ట్ ఏరియా, మెడిప్లస్ లైన్స్‌లలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు.
- 11 కేవీ డైమండ్ హిల్స్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 1.30 గంటల నుంచి మధ్యాహ్నం 3గంట వరకు డైమండ్ హిల్స్, సాయిరాం కాలనీ, గోపన్‌పల్లి, జవహర్ నవోదయస్కూల్ ఎదురు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు.
- 11 కేవీ నల్లగండ్ల హుడా కాలనీ ఫీడర్ పరిధిలో 3 గంటల నుంచి 4.30 వరకు నల్లగండ్ల హుడా, నల్లగండ్ల రత్నదీప్ వెనుక ప్రాంతంలో, నల్లగండ్ల హుడా మొయిన్‌రోడ్డులో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని, వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఏఈ కోరారు.

గచ్చిబౌలి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో

గచ్చిబౌలి: గచ్చిబౌలి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ వేణుగోపాల్ తెలిపారు. శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గచ్చిబౌలి స్ట్రీట్ నం.3, ప్రధాన రోడ్డు నుంచి రాడిసన్ హోటల్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఆల్విన్‌కాలనీ: అడ్డగుట్ట 11 కేవీ ఫీడర్, 33/11కేవీ హెచ్‌ఎంటీ హిల్స్ సబ్ స్టేషన్ ఫీడర్ పరిధిలో ఉదయం 11:30 నుంచి 1 గంట వరకు భాగ్యనగర్‌కాలనీ ఫేజ్ 3లో, 11:30 నుంచి 1 గంట వరకు ఆదిత్యనగర్ ఫీడర్ పరిధిలోని హెచ్‌ఎంటీ హిల్స్, ఆదిత్య హోమ్స్ వెనుక వైపు, ఆదిత్య నగర్, తులసినగర్, శుభోదయ కాలనీల్లో, 3:30 నుంచి 5 గంటలకు వినాయక ఫీడర్ పరిధిలో హెచ్‌ఎంటీ శాతవాహన నగర్, కళామందిర్ రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేయనున్నట్లు తెలిపారు.

ఎందుకీ నిర్లక్ష్యం.?

చినుకు పడితే రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద రాకపోకలు బంద్

- చేసేది లేక రైల్వే ట్రాక్ దాటుకుంటూ వెళ్లాల్సిన దుస్థితి
- నేటికీ వర్షపు నీటిని తొలగించని సంబంధిత అధికారులు
- నీటిని వెంటనే తొలగించేలా ఏర్పాట్లు చేయాలని వినతి
- అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని డిమాండ్



పాపిరెడ్డికాలనీలో మూసివేసిన రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద చెట్ల కొమ్మలను అడ్డుగా వేసిన దృశ్యం

శేరిలింగంపల్లి: పేదల కాలనీకి ప్రధాన దారి అయిన రైల్వే అండర్‌బ్రిడ్జి పట్ల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. చినుకు పడితే వర్షపు నీరు వచ్చి చేరడం.. 3 నుంచి 4 రోజుల పాటు రాకపోకలు నిలిచిపోవడం ఇక్కడ పరిపాటిగా మారింది. ప్రతి ఏడాది జూన్ నుంచి నవంబర్ వరకు ఇదే పరిస్థితి నెలకొంటోందని స్థానికులు వాపోతున్నారు. చందానగర్ రైల్వే స్టేషన్ సమీపంలోని పాపిరెడ్డికాలనీకి స్థానికుల రాకపోకల కోసం రైల్వే అండర్ బ్రిడ్జిని నిర్మించారు. దీని నిర్వహణను పట్టించుకోకపోవడంతో స్థానికులు నానా అవస్థలు పడుతున్నారు. నీరు నిలిచినప్పుడల్లా రైల్వే ట్రాక్‌ను దాటుకుని వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని చెబుతున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకపోవడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అండర్ బ్రిడ్జి నిర్మాణం నుంచి ఇప్పటి వరకు...

- పాపిరెడ్డికాలనీవాసులు చందానగర్ రాకపోకలు సాగించేందుకు రైల్వే ట్రాక్ దాటుతూ ప్రాణాలు కోల్పోతున్న తరుణంలో ఆర్‌యూబీకి శ్రీకారం చుట్టారు.
- 2011లో అప్పటి కేంద్రమంత్రి జైపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే భిక్షపతియాదవ్ ఆర్‌యూబీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.
- అనుమతులు వచ్చి పనులు పూర్తి చేసే సరికి 2015 నాటికి అందుబాటులోకి వచ్చింది.
- అయినా వర్షం వచ్చిందంటే మూసివేసివేయడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.
- వర్షం నీరు ఆర్‌యూబీలో వచ్చిన వాటిని ఎప్పటికప్పుడు తొలగించకపోవడంతో ఇబ్బందుల నేపథ్యంలో పూర్తి మూసివేశారు.
- పాపిరెడ్డి కాలనీ, సురభీ కాలనీ, సందయ్యనగర్, రాజీవ్ గృహకల్ప, రాజీవ్ స్వగృహ తదితర ప్రాంతాల్లో సుమారు 75 వేల జనాభా నివాసం ఉంటున్నారు. వారు చందానగర్ వెళ్లేందుకు చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది.
- పాదచారులు అయితే చందానగర్ రైల్వే స్టేషన్‌లో భయపడుతూనే పట్టాలు దాటుతున్నారు.
- పాపిరెడ్డి కాలనీ ఆర్‌యూబీ మూసివేసినా కూడ అందులో ఏర్పాటు చేసిన లైట్లు మాత్రం నిరంతరాయంగా వెలగడం గమనార్హం.



అండర్ బ్రిడ్జి మూసివేయడంతో చందానగర్ రైల్వే స్టేషన్‌లో పట్టాలు దాటుకుంటూ వెళ్తున్న స్థానికులు

వరద నీరు నిల్వ ఉండకుండా చూడాలి...

- ఎప్పటికప్పుడు వరదనీటిని సాఫీగా వెళ్లేలా ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంది. కానీ అండర్ బ్రిడ్జి నిర్మించి చేతులు దులుపుకోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.
- వర్షం నీటిని ఎప్పటికప్పుడు తొలగించేలా జీహెచ్‌ఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.
- అండర్‌బ్రిడ్జి వద్ద ఆటోమెటిక్ మోటార్‌ను ఏర్పాటు చేసి వర్షపు నీరు రాగానే తోడిపోసే విధంగా ఏర్పాట్లు చేయాలని స్థానికులు కోరుతున్నారు.
- వరదనీరు నిల్వ ఉండకుండా చేస్తే పాపిరెడ్డి కాలనీ తదితర ప్రాంతాల వాసులు సులువుగా రాకపోకలు సాగించేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.
- ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా చర్యలు చేపడితేనే ఇది సాధ్యమవుతుందని చెబుతున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



విశ్వేశ్వరయ్యకాలనీలో సమస్యలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్: చందానగర్ డివిజన్ పరిధిలోని విశ్వేశ్వరయ్య కాలనీలో మురుగు రోడ్డుపై పారుతోందని స్థానికులు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శుక్రవారం కార్పొరేటర్లు మంజులరఘునాథ్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, జలమండలి అధికారులతో కలసి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాలనీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కొత్త యూజీడీ పైప్‌లైన్‌లను నిర్మాంచాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు రఘునాథ్‌రెడ్డి, నరేందర్ బల్లా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి సమగ్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

ఎన్‌సీటీఈ చైర్మన్ ప్రొ. పంకజ్ అరోరా



రాయదుర్గం: బోధనలో మార్పులు చేస్తూ విద్యార్థి సమగ్ర అభివృద్ధిపై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్(ఎన్‌సీటీఈ) చైర్మన్ ప్రొఫెసర్ పంకజ్ అరోరా సూచించారు. గచ్చిబౌలిలోని మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయంలో ఎన్‌సీటీఈ నిర్వహించిన ఐటీఈపీ, ఎస్ఎంఎం, ఎస్‌పీఎస్‌టీలపై రెండు రోజుల నేషనల్ సెన్సిటైజేషన్, ఓరియంటేషన్ వర్క్‌షాప్ శుక్రవారం ముగిసింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వృత్తిపరమైన ప్రమాణాలతో బోధనా పద్ధతులపై పలు అంశాలను వివరించారు. ఎస్ఎంఎం, ఎస్‌పీఎస్‌టీపై రెండు కీలక మాడ్యూల్స్‌ను సమర్పించారు. ఉద్వేగభరితమైన, ప్రేరణ పొందిన, అధిక అర్హత కలిగిన, వృత్తిపరంగా శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఎన్‌ఈపీ–2020పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

- 'మనూ'వీసీ ప్రొ. సయ్యద్ ఐనుల్ హసన్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు వృత్తిపరమైన ప్రమాణాలకు కట్టుబడి ఉండాలన్నారు. అంతకు ముందు ప్రొ. వనజ సంపాదకత్వం వహించిన ఫిజికల్ సైన్స్ టీచింగ్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్, ట్రైనింగ్ డీన్ ప్రొ. వనజ ప్రసంగించారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి



శేరిలింగంపల్లి సర్కిల్ డీసీని కలిసిన గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

రాయదుర్గం: గచ్చిబౌలి డివిజన్‌లో అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని శేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ముకుందొరెడ్డిని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి కోరారు. శుక్రవారం డీసీ ముకుందొరెడ్డిని ఆయన కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో కలిసి పూల మొక్కను అందించారు. అనంతరం గచ్చిబౌలి డివిజన్‌లోని కాలనీలు, బస్తీలలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, కొనసాగుతున్న పనులను డీసీకి వివరించారు. ప్రస్తుతం డివిజన్ పరిధిలో పెండింగ్ పనులు, నూతనంగా అవసరమైన పనులకు నిధుల వివరాలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ... అన్ని విభాగాల అధికారులతో ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని సమస్యల పరిష్కారంపై చర్చిద్దామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హన్మంతునాయక్, సీనియర్ నాయకులు శేఖర్, రాజు, పల్లపుచంద్రమౌళి, సుమన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

మియాపూర్: ఆర్టీసీ మియాపూర్–2 డిపో పరిధిలో శనివారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డీఎం వెంకటేశం ఓ ప్రకటనలో వెల్లడించారు. డిపో పరిధిలోని మియాపూర్, బాచుపల్లి, మల్లంపేట్‌తో పాటుగా నిజాంపేట్ పరిసర ప్రాంతాల ప్రజలు ఆర్టీ బస్సు సర్వీస్ సేవలకు సంబంధించి తమ సమస్యలతో పాటుగా సూచనలు, సలహాలు తెలియజేయాలన్నారు. ప్రయాణికులు తెలిపిన సమస్యలు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఉదయం 11గంటల నుంచి 12 గంటల వరకు 9959226420కు ఫోన్ ద్వారా సమస్యలు తెలియజేయాలన్నారు.

హెచ్‌సీయూ విద్యార్థినికి ప్రతిష్టాత్మక అవార్డు



రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని విద్యార్థినికి ప్రతిష్టాత్మకమైన క్వాలిటీ ఎక్స్‌లెన్స్‌లో డాక్టర్ దినేష్ మెమోరియల్ అవార్డు వచ్చింది. స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్‌లో హెల్త్‌కేర్ అండ్ హస్పిటల్ మేనేజ్‌మెంట్‌లో ఎంబీఏ కోర్సులో రెండో సంవత్సర చదువుతున్న డాక్టర్ ఆర్య అగర్వాల్ డాటాకాన్–2024 సదస్సులో పాల్గొని అవార్డును అందుకున్నారు. రూ.10వేల నగదు పురస్కారంతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమెను ఫ్యాకల్టీ ప్రతినిధులు, విద్యార్థులు అభినందించారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలి

పటాన్‌చెరు: యువత ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్ అన్నారు. మండలంలోని రుద్రారంలో గురువారం రాత్రి ఎస్ఎంఆర్ యువసేన సభ్యుడు ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలహారం బండి ఊరేగింపులో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేసి ఊరేగింపును ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు నీలం మధును ఘనంగా సత్కరించారు.



కూల్చారు.. తొలగించలేదు.!



మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్‌లో అలాగే ఉన్న కూల్చిన వ్యర్థాలు

మాదాపూర్: హైడ్రా అధికారులు మాదాపూర్‌లో చెరువు పక్కనే ఉన్న ఎన్ కన్వెన్షన్ నిర్మాణాలను కూల్చివేస్తున్నారు. కూల్చివేసిన వ్యర్థాలు తొలగించకపోవడంతో తిరిగి చెరువులోకే చేరి మురికిగా మారుతున్నాయి. హైడ్రా అధికారులు పూర్తి స్థాయిలో కూల్చి వారం రోజులు కావస్తున్నా వ్యర్థాలను మాత్రం తొలగించలేదు. ఎన్ కన్వెన్షన్ నిర్వాహకులు, యజమానులు ఇప్పటి వరకు వ్యర్థాలను తొలగించలేదు. సంబంధిత అధికారులు సైతం పట్టించుకోవడం లేదు. చెరువు పక్కనే ఉండటంతో కొద్దిపాటి వర్షం పడిందంటే వ్యర్థాలు సైతం తిరిగి చెరువులోకే చేరుతాయి. వెంటనే సంబంధిత అధికారులు లేదా నిర్వాహకులు స్పందించి వ్యర్థాలను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

దశలవారీగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం



నేతాజీనగర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, కాలనీ వాసులు

శేరిలింగంపల్లి: నేతాజీనగర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానని గచ్చిబౌలి కార్పొరేటర్ వి. గంగాధర్‌రెడ్డి తెలిపారు. డివిజన్ పరిధిలోని నేతాజీనగర్‌లో కార్పొరేటర్ శుక్రవారం పర్యటించారు. కాలనీవాసులు డ్రైనేజీ, రోడ్లు, శానిటేషన్ తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.... కాలనీలో వేయాల్సిన యూజీడీ, సీసీ రోడ్లను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. మంచినీటి వసతి మెరుగుపరిచేందుకు మంజీర లైన్లను వేస్తామనిన్నారు. దశలవారీగా అభివృద్ధి పనులు పూర్తి చేసి నేతాజీనగర్‌లో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ సునీల్, రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు హనుమంతు నాయక్, నేతాజీనగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు భేరి రాంచందర్ యాదవ్, ఉపాధ్యక్షులు రాయుడు, సీనియర్ నాయకులు శేఖర్, రజు, చంద్రమౌళి, సుమన్, రమేష్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఏరియా ఆస్పత్రిలో కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

- ల్యాబ్, రోగుల వార్డుల పరిశీలన
- రోగులు కూర్చోవడానికి కుర్చీలు లేకపోవడంపై అసహనం



ఆస్పత్రిలో వసతులపై ఆరా తీసుతున్న ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్

చందానగర్: కొండాపూర్‌లోని జిల్లా ఆస్పత్రిని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, ఆస్పత్రి సూపరింటెండెంట్ అనురాగిని రెడ్డిలు కమిషనర్ కర్ణన్‌ను స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమిషనర్ కర్ణన్ ఓపీ రోగుల వార్డులను పరిశీలించి వైద్య సేవలపై ఆరా తీశారు. ల్యాబ్‌లలో రక్త పరీక్షలు ప్రతి రోజు ఎన్ని పరీక్షలు చేసి రిపోర్టులు అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. రోగులకు వైద్య పరీక్షలు చేసేటప్పుడు రోగులు కూర్చోవడానికి కుర్చీలు లేకపోవడంతో వైద్యులపై అసహనం వ్యక్తం చేశారు.

- అనంతరం ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కొండాపూర్ జిల్లా ఆస్పత్రిని తనిఖీలు చేశానన్నారు. వైరల్ జ్వరాలతో ప్రభుత్వ ఆసుపత్రులు నిండిపోతున్నాయని అన్నారు. ఈ ఆస్పత్రుల్లో రోగులకు కనీస వసతులు ఉన్నాయా లేవా అనే దానిపై తనిఖీలు చేపడుతున్నామని అన్నారు.
- గర్భిణులకు మెటర్నిటీ వార్డులో డెలివరీలు కూడా చేస్తున్నారన్నారు. కొన్ని యంత్ర పరికరాలు అవసమున్నాయని వైద్యులు తనకు తెలియజేశారని అవి కూడా ప్రభుత్వంతో మాట్లాడి త్వరలోనే ఆస్పత్రికి అందిస్తామన్నారు.
- ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న డైట్ బిల్లులు రావడం లేదని కాంట్రాక్టర్ తిరుమలేష్ వాపోయారు. సుమారు రూ.80 లక్షల బిల్లులు రావాలని, రూ.12 లక్షలు విడుదల చేశామని ఆస్పత్రి సూపరింటెండెంట్ అనురాగినిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజు యాదవ్, ఆర్ఎంఓ డాక్టర్ చంద్ర కృష్ణ, వైద్యులు సుధాకర్ బాబు, ప్రహ్లాద, ఆస్పత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





రోగి సహాయకులతో మాట్లాడి మందులను పరిశీలిస్తున్న కమిషనర్ ఆర్‌వీ కర్ణన్

దోమల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

- నిరంతరం ఫాగింగ్, నీరు నిల్వలేకుండా జాగ్రత్తలు చేపట్టాలి
- విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి ఆదేశం



జీహెచ్‌ఎంసీ వెస్ట్‌జోన్ శేరిలింగంపల్లి పరిధిలో చెరువును పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి

గచ్చిబౌలి: దోమల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జీహెచ్‌ఎంసీ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ జోన్ పరిధిలో ఆయన అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా జోన్ వ్యాప్తంగా దోమల నివారణ చర్యలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వర్షాకాలంలో నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు.

సాయంత్ర వేళల్లో విస్తృతంగా ఫాగింగ్..

- జోన్ పరిధిలోని యూసుఫ్‌గూడ ఆర్‌సీపురం–పటాన్‌చెరు, శేరిలింగంపల్లి, చందానగర్ సర్కిళ్లలో నిత్యం సాయంత్ర వేళల్లో విస్తృతంగా ఫాగింగ్ ప్రక్రియను చేయిస్తున్నట్లు తెలిపారు. రహదారులు, నివాసాల నడుమ వర్షపునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవటంతో పాటు ప్రజలలోనూ అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. టైర్లు, కొబ్బరికుడకలు, డ్రమ్ములు, కొబ్బరి బోండాలు సహా ఇనుప డబ్బాలలో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు.

చెరువులు, కుంటలలో ప్రత్యేక స్ప్రే...

- చెరువులు, కుంటలలో గుర్రపుడెక్క తొలగింపుతోపాటు పునరావృత్తం కాకుండా ప్రత్యేక స్ప్రే చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. లార్వా దశలోనే నియంత్రణ చర్యలు చేపడుతున్నామన్నారు. చెరువులు, కుంటల పరిసరాలలోని సంక్షేమ సంఘాల భాగస్వామ్యంతో చెరువులలో ఆయిల్ బాల్స్‌ను వేయిస్తున్నామని తెలిపారు.
- ఏరియా సహా బస్తీ దవాఖానాల నుంచి రోజువారీగా అందే నివేదికల ఆధారంగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని అన్నారు. డెంగీ కేసులు నమోదైన ప్రాంతాలలో ప్రభావిత నివాసం నుంచి సుమారు 150 ఇళ్ల వరకు దోమల నివారణకు కృషి చేస్తున్నామని అన్నారు. విద్యా సంస్థలలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలను చేపట్టి చైతన్య పరుస్తున్నామని తెలిపారు.

